రిస్క్ వద్దు..కారుకే గుద్దు..

- పనిచేసే వారికే పట్టం కట్టాలి
- బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.

చండూరు :రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన పాల్వాయి స్రవంతి రెడ్డి

చండూరు, నవంబర్ 28: ఎన్నికల్లో ప్రజలు రిస్క్ తీసుకోవద్దని, అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకే ఓటేయాలని బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన రోడ్ షో లో ఆయన మాట్లాడారు. 2018కి ముందు నియోజకవర్గం అభివృద్ధిలో ఎట్లుండే ఇప్పుడు ఎట్లుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. మీరు ఇచ్చే తీర్పు పైనే ఈ ప్రాంత అభివృద్ధి ఆధారపడిందని ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. ఉప ఎన్నిక తర్వాత నియోజకవర్గంలో రూ. 570 కోట్లు, మున్సిపాలిటీకి 40 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశానన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు చండూరు లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. మరోసారి ఆశీర్వదిస్తే చండూరు లో 30 పడకల దవాఖాన ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని గుర్తుచేశారు. చండూరును మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్నందున అభివృద్ధి పనులు కొనసాగుతాయనారు. వివిధ కుల సంఘాలకు ప్రభుత్వ నిధులతో ఆలయాలు నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు. చేనేత కార్మికులకు చేనేత మిత్ర పథకం కింద సహాయాన్నిరూ.5 వేలకు పెంచుతామని అన్నారు. పనిచేసే వానికే పట్టం కట్టాలని, మునుగోడు ఆత్మ గౌరవాన్ని అమ్ముకున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఓటర్లతో డబ్బులు సంపాదిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. కన్న తల్లి లాంటి పార్టీని చచ్చిపోయిందని దుర్భాషలాడి మళ్లీ అదే పార్టీలో చేరడం ఆయనకే చెల్లుతుందన్నారు. గురువారం జరిగే ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కల్యాణీరవి కుమార్, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళావెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న,మంచుకొండ కీర్తి సంజయ్, అన్నెపర్తి శేఖర్, కొంరెడ్డి యాదయ్య, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బూతరాజు దశరథ, బోయపల్లి అనంత్, పెండం ధనంజయ, రాపోలు నారాయణ, నకిరేకంటి రామలింగం,కొత్తపాటి సతీశ్, అన్నెపర్తి యాదగిరి, పన్నాల లింగయ్య, కట్ట అంజయ్య, బొమ్మరబోయిన వెంకటేశం పాల్గొన్నారు.

చండూరులో బీఆర్ఎస్ రోడ్ షోకు హాజరైన ప్రజలు

కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలి

చౌటుప్పల్, నవంబర్ 28: బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి అరుణ, కుమార్తె రమ్య, కోడలు స్రవంతి ప్రజలను కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని లక్కారంలో మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ తిరిగి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కానుగు బాలరాజు, గుండెబోయిన వెంకటేశం యాదవ్, చుక్క యాదయ్య, సయ్యద్, గోరేమియా పాల్గొన్నారు.

చౌటుప్పల్: లక్కారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి

గట్టుప్పల్ : నామాపురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి

గట్టుప్పల్ : మండలంలోని నామాపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్,ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేశ్,సహకార సంఘం చైర్మన్ బాలం నర్సింహ, మాజీ సర్పంచ్ గంట కృష్ణ సాగర్, బట్టు వెంకటేశ్ పాల్గొన్నారు.

గట్టుప్పల్ : మండల కేంద్రంలో పలు బూతులలో బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు జూలూరి పురుషోత్తం, నాయకులు కుకుడాల వినోద్ నేత, అరిఫ్, నవీన్, నరేశ్, రాజశేఖర్, శ్రీశైలం, సంతోష్, శ్రీను, భాస్కర్, సందీప్ పాల్గొన్నారు.

గట్టుప్పల్: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు

మర్రిగూడ : వట్టిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, సర్పంచ్ కల్లు స్వాతీనవీన్

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,సర్పంచ్ కల్లు స్వాతీనవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, కొంపెల్లి నాగరాజు గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి

- రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి
- 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

నాంపల్లి, నవంబర్ 28: ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వడ్డేపల్లి, గానుగుపల్లి గ్రామాలకు చెందిన 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గానుగుపల్లి సర్పంచ్ కారింగ్ నర్సింహ, వడ్డేపల్లి సర్పంచ్ బుషిపాక నగేశ్ ,మాల్ మార్కెట్ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, వడ్డేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బుషిపాక వెంకటేశ్వర్లు, బుష్పాక నాగరాజు, కాటిక కుమార్, కొత్తగోళ్ల రాజయ్య, నక్కనవోని మల్లేశ్ , కాటిక భిక్షం, కటిక రమేశ్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వానిదే విజయం'

చౌటుప్పల్ రూరల్: రాపోలు ఆనందభాస్కర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గౌడ సంఘం నాయకులు,కార్యకర్తలు

చౌటుప్పల్‌రూరల్,నవంబర్28 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ సాధించడం ఖాయమని మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ అన్నారు. మండలంలోని కోయ్యలగూడెం గ్రామంలోని గౌడ కులస్తులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి అయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కారు గుర్తుపై ఓటు వేసి ఆయనకు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కాంక్షించే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్,గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూసుకుంట్లకు మద్దతుగా గట్టుప్పల్‌లో భారీ ర్యాలీ

గట్టుప్పల్ మండలకేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

గట్టుప్పల్, నవంబర్ 28 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అభి వృద్ధిలో వెనకబడిన మునుగోడు నియోజకవర్గం సాధించుకున్న నూతన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే మునుగోడు అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్, జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీటీసీలు అవ్వారి గీతాశ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, మండల కన్వీనర్ ఈడెం కైలాసం, నాయకులు బొడిగె వెంకటేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, జూలూరి పురుషోత్తం, చెరుపల్లి రమేశ్, కూకుడాల వినోద్ నేత పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ఫ్లాగ్ మార్చ్

చౌటుప్పల్ : ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న ఏసీపీ మొగులయ్య

చౌటుప్పల్,నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చౌటుప్పల్‌లో ప్రత్యేక పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ మొగులయ్య ,సీఐలు ఎస్.దేవేందర్, మహేశ్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య, పోలీస్ బలగాలు పాల్గొన్నారు.